ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 180 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 7 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## ఏడాదిలోపే
# ఇందిరమ్మ టవర్స్ పూర్తి

### వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

### 5,218 మంది అర్హుల నుంచి లక్కీడ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి ..మిగతా 2లో

## కెసిఆర్ భూముల రికార్డుల
# పరిశీలనకు నోటీసు

### సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి



### కెసిఆర్ ఫామ్ హౌస్ భూముల విచారణపై రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలో 45 ఎకరాల భూముల ఆచూకీ లభ్యం కానందున, వాటి గుర్తింపునకు వెంటనే సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. 22 ఏ విషయంలో గత నెల 16వ తేదీన శాసనసభలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ఆ భూములపై విచారణకు ఆదేశించారు. ఆ విచారణ పురోగతిపై ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోదీ పెవిలియన్‌లో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతి వివరాలను కమిటీ సభ్యులు వివరించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని అధికారులు చెప్పారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి,



శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్ 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి, ఆయన కుటుంబ ..మిగతా 2లో

# జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే

### రాహుల్ గాంధీ.. సేవ్ డెమోక్రసీ పేరుతో ఢిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ

### సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమోక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల ..మిగతా 2లో

# మమ్మల్ని కలవాలని ఏ పార్టీ కోరలేదు

### కలిసేందుకు నిర్దిష్టమైన విధానం ఉంది

### రాహుల్ నేతృత్వ నిరసనపై ఈసీ వ్యాఖ్యలు

### ఇరు పక్షాలు ఆమోదిస్తేనే సమావేశం సాధ్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఎంపీలు ఎన్నికల సంఘాన్ని కలవాలని చేసిన ప్రయత్నంపై ఎన్నికల సంఘం స్పందించింది. మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా అధికారికంగా అపాయింట్‌మెంట్ కోరలేదని, ఆ తర్వాత వచ్చిన సమావేశ ప్రతిపాదనను నిబంధనలకు విరుద్ధంగా భావించి ఆమోదించలేదని తెలిపింది. ఉదయం కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం వైపు పాదయాత్ర చేపట్టాయని ఆ సందర్భంగా కొంతమంది ఎంపీలు తమ ప్రతినిధి బృందాలతో కమిషన్‌ను ..మిగతా 2లో

# వాయుసేన చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్

### వైమానిక దళంలో నాలుగు దశాబ్దాలుగా సేవలు.. అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

భారత వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 31 ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున నూతన ఎయిర్ చీఫ్‌గా ఆశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ వాయుసేనలో దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ ఫైటర్ పైలట్. 1966 డిసెంబర్ 9న జన్మించిన దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక హోదాల్లో



సేవలందించిన ఆయనకు ఆపరేషనల్, శిక్షణ, విధాన రూపకల్పన, విమాన పరీక్షలు, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో విస్తృత అనుభవం ఉంది. ఆయన ప్రయాణంలో ఫైటర్ పైలట్‌గా మాత్రమే కాకుండా ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భారత వాయుసేనలోని పలు కీలక యుద్ధ, శిక్షణ విమానాలను నడిపిన అనుభవం కూడా ఉంది. మిరాజ్-2000, వివిధ మిగ్ సిరీస్ విమానాలు, కిరణ్, జాగ్వార్, ఐఎల్-78, హాక్‌తో పాటు స్వదేశీ తేజస్‌లోనూ ఆయన ప్రయాణించారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా పనిచేసిన అనుభవం, భవిష్యత్ విమాన సాంకేతికత, యుద్ధ సామర్థ్యాలపై ఆయనకు ప్రత్యేక అవగాహనను కల్పించింది.



## సంక్షేమం ఉచితం కాదు..
# రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి

### 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారంప్రపంచంలో ఎక్కడా లేదు?

### తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

### బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు.. మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని నివేదికలో స్పష్టం చేసింది. ఆర్థిక సంవత్సరంలో (ఈజ26) బలమైన పెట్టుబడులు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం కారణంగా వృద్ధి రేటు 7.8 శాతానికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇదే ఒరవడి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతోందని, వృద్ధికి ప్రైవేట్ వినియోగమే ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుందని విశ్లేషించింది. వీటికి తోడు, అంచనాల కంటే మెరుగ్గా రాణిస్తున్న ఎగుమతులు కూడా ..మిగతా 2లో

# గ్రేటర్ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

గాంధీ జయంతి సందర్భంగా నగరంలో మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు తెలంగాణ హైకోర్టు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ దాఖలైన పిటిషన్‌పై నిన్న విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. తార్నాకకు చెందిన న్యాయ విద్యార్థి వడ్ల శ్రీకాంత్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతంలో ఇలాంటి ఉత్తర్వులపై శ్రీకాంత్ కోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. స్లాటర్‌హౌస్‌లు, ..మిగతా 2లో



# జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...**

హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. “చూడండి, మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులన్నింటినీ హరించివేస్తోంది. అందుకే మేము ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. స్వాతంత్రం తర్వాత మనం పొందిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఈ ప్రభుత్వం ఈ రోజు అంతం చేయడానికి పనిచేస్తోంది. సీఈసీ కేవలం ప్రభుత్వం చేతిలోని ఓ కీలుబొమ్మ. మోదీ, అమిత్ షా ఏమి చెబితే జ్ఞానేశ్ కుమార్ అది చేస్తున్నారు. ఎన్నికల సంఘం పనితీరు ఇలా ఉండడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి హానికరం. దీని వల్ల ప్రజాస్వామ్యం నాశనం అవుతుంది. రాజ్యాంగం అంతమవుతుంది. హిట్లర్ తరహా పాలన వస్తుంది. దీనితో మొత్తం ప్రజానీకం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుంది. స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు” అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఓటు హక్కు హరిస్తున్నారు!**

కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా పౌరుల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపించారు. ఫారమ్ 6, 7ల్లో చేసిన మార్పులపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. “ఇది చాలా తీవ్రమైన సమస్య. 18 ఏళ్ల పైబడిన ప్రతి భారతీయ పౌరుడికి తమకు నచ్చే వ్యక్తి ఓటు వేసే హక్కు ప్రాథమిక హక్కు ఉంటుంది. కానీ ఎన్నిక సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ మన పౌరులను వారి ప్రాథమిక హక్కుకు దూరం చేస్తోంది. అందుకే సుప్రీంకోర్టు కూడా ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుందని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారమ్ 6, 7ల్లో మార్పులను ఆందోళనకర అంశాలుగా గుర్తించింది” అని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.

**2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయ్!**

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ అక్రమాలకు పాల్పడిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. “గతంలో కూడా జ్ఞానేశ్ కుమార్‌పై ఆరోపణలు వచ్చాయి. 2017. 2019, 2022, 2024ల్లో ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడింది. ఇక బంగాల్‌లో అయితే వారు పూర్తిగా బహిరంగంగానే అక్రమాలకు పాల్పడ్డారు. ఇది ఎవరికీ కనిపించదు? ఇక యూపీ ఉపఎన్నికల్లో ఓట్ల చోరీ ఎలా జరిగిందో స్పష్టంగా కనిపించింది. చండీగఢ్ ట్రిక్‌ను ఎవరైనా మరిచిపోగలరా?” అని ఆయన అన్నారు. అందువల్ల సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మోదీ, షా, జ్ఞానేశ్ రాజీనామా చేయాల్సిందే!**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు, మద్దతుదారులు దిల్లీ వీధుల్లో మంగళవారం ర్యాలీ చేశారు. ఆ తర్వాత కూటమికి చెందిన ఎంపీలు నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ -ఎస్పీ ఎంపీ సుప్రియా సూలేతోపాటు పలువురు ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు.

# మమ్మల్ని కలవాలని ఏ పార్టీ కోరలేదు

**మొదటి పేజీ తరువాయి...**

కలవాలనుకుంటున్నట్లు మీడియా ద్వారా తెలిసిందని ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే సాయంత్రం 4 గంటల వరకు ఏ పార్టీ ప్రతినిధులు అపాయింట్‌మెంట్ కోరలేదని స్పష్టం చేసింది. సాయంత్రం 4 గంటల తర్వాత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఎంపీల బృందం కమిషన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాలనుకుంటున్నట్లు ఢిల్లీ పోలీసుల నుంచి సమాచారం అందిందని ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీలతో సమావేశాల కోసం 2025లో ఒక విధానాన్ని ఏర్పాటు చేసినట్లు, దానిని అన్ని పార్టీలకు తెలియజేసినట్లు ఎన్నికల సంఘం గుర్తు చేసింది. ఏ పార్టీ ప్రతినిధి బృందమైనా, లేదా పలు పార్టీల ఉమ్మడి బృందమైనా కమిషన్‌ను కలవాలనుకుంటే అధికారిక ప్రతినిధి ద్వారా అపాయింట్‌మెంట్ కోరాలని, ఆ తర్వాత ఇరు పక్షాలు అంగీకరించిన సమయంలోనే సమావేశం జరుగుతుందని వివరించింది. సాయంత్రం 4 గంటల తర్వాత ఢిల్లీ పోలీసుల ప్రతిపాదనలో సమావేశం 240 మంది ఎంపీల బృందంతో జరగనున్నట్లు, ప్రతిపాదిత వేదిక పార్లమెంట్ హౌస్ అనెక్స్ అని ఢిల్లీ పోలీస్ డీసీపీ తెలియజేశారని సంఘం వెల్లడించింది. నియమావళి ప్రకారం ఇలాంటి సమావేశాలు ఎన్నికల సంఘం ప్రాంగణంలోనే జరగాలి కాబట్టి ఆ అభ్యర్థనను ఆమోదించలేదని ఎన్నికల సంఘం తెలిపింది. వినతిపత్రాన్ని స్వీకరించేందుకు కమిషన్‌లోని అత్యంత సీనియర్ అధికారిని సమావేశ వేదికకు పంపేందుకు సిద్ధమైనా ఆ ప్రతిపాదనను కూడా ఎంపీలు తిరస్కరించారని చెప్పింది. దేశ పార్లమెంటరీ, ప్రజాస్వామ్య ప్రక్రియలను, తమ నియమనిబంధనలను, సంప్రదాయాలను గౌరవిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఏ రాజకీయ పార్టీ అయినా ఎప్పుడైనా సమావేశం కోసం అభ్యర్థించవచ్చని, సౌకర్యాలను బట్టి సమావేశం ఏర్పాటు చేయవచ్చని, ఇది సహజమైన ప్రక్రియ అని పేర్కొంది. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘానికి విపక్ష ఎంపీల సేవ్ డెమోక్రసీ మార్చ్ మంగళవారం ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ చేపట్టారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు మార్చ్‌ను అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో ధర్నాకు దిగారు. ఆ తర్వాత ధర్నా చేసిన నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సుమారు 300 మంది ఎంపీలు కమిషనర్లను కలవాలనుకుంటే పోలీసులు ఆపారని, తాము కోట్లాది మంది ప్రజల ప్రతినిధులమని, ఎన్నికల కమిషనర్లు ఎందుకు కలవడం లేదని ప్రశ్నించారు. కమిషన్ కార్యాలయం కొద్ది దూరంలోనే ఉన్నా తమను అనుమతించలేదని ఆరోపించారు.



# గ్రేటర్ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

మాంసం దుకాణాల మూసివేతకు సంబంధించిన ఏ ఉత్తర్వులైనా జీహెచ్ఎంసీ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగానే ఉండాలని స్పష్టం చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరించారు.అయితే, ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్లాటర్‌హౌస్‌లు, రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను మూసివేయాలని సెప్టెంబర్ 30న జీహెచ్ఎంసీ పత్రికా ప్రకటన విడుదల చేసిందని ఆయన వాదించారు. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం రూపొందించిన నిబంధనలను గెజిట్‌లో ప్రచురించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. మాంసం దుకాణాల మూసివేత వ్యాపారుల ప్రాథమిక హక్కులను (ఆర్టికల్ 19(1)(ఞ)) ఉల్లంఘిస్తుందని తెలిపారు.కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనకు రూ.50,000 జరిమానా విధించాలని పిటిషన్‌లో కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం, కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వచ్చేనెల 2వ తేదీకి వాయిదా వేసింది.

# ఇస్నాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌గా మహేష్

**పటాన్ చెరు, అక్టోబర్ 6 ( ప్రభాత ఉదయం):**

ఇటీవల సంగారెడ్డి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్లలో భాగంగా ఏర్పడిన ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా మహేష్ బాధ్యతలు స్వీకరించారు. జిన్నారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ నెలకొల్పిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మహేష్ పేర్కొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన నీలం మధు ముదిరాజ్

### యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**పటాన్ చెరు, అక్టోబర్ 6 ( ప్రభాత ఉదయం):**

రోడ్డు ప్రమాదంలో గాయపడి సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొల్లారం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను నీలం మధు ముదిరాజ్ మంగళవారం పరామర్శించారు. ఆయనకు సంబంధించిన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధితుడి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర సౌండ్స్ & డెకరేషన్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా దర్గా వీరేశం ఎన్నిక

**పటాన్ చెరు, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం):**



ఉమ్మడి జిన్నారం మండల (జిన్నారం, గుమ్మడిదల) పరిధిలోని ‘శ్రీ వీరభద్ర సౌండ్స్ ఌ డెకరేషన్స్ యూనియన్’ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన బాధ్యులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా దర్గా వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గ వివరాల ప్రకారం అధ్యక్షులుగా దర్గా వీరేశం, ఉపాధ్యక్షులుగా ఎం. సత్యనారాయణ, టి. ప్రవీణ్ (నల్తూరు), కోశాధికారిగా కె. శ్రీనివాస్ గౌడ్ (గుమ్మడిదల) ప్రధాన కార్యదర్శులుగా ఎ. ప్రసాద్ (రామచంద్రాపురం), ఎం. క్రాంతి (జిన్నారం), సలహాదారులుగా వై. ఆంజనేయులు (గుమ్మడిదల), ఎం. నరసింహులు (గుమ్మడిదల) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దర్గా వీరేశం మాట్లాడుతూ యూనియన్ సంక్షేమానికి, సౌండ్స్ ఌ డెకరేషన్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, యజమానుల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అందరి సమన్వయంతో సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు యూనియన్ ప్రతినిధులు, సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్ధేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ, వివేకానంద, పలువురు లబ్దిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. “మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి” అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు.పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా, కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కెసిఆర్ భూముల రికార్డుల పరిశీలనకు నోటీసు

**మొదటి పేజీ తరువాయి...**

సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం ‘తెలంగాణ అమరవీరుల కాలనీ’ని నిర్మించాలని ఆదేశించారు. అమరవీరుల కుటుంబాల కు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగిం చాలని, వచ్చే జూన్ 2వ తేదీలోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వా యర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని అధి కారులకు సూచించారు. మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినియోగించే వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# సంక్షేమం ఉచితం కాదు..

# రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి

**మొదటి పేజీ తరువాయి...**

ఆర్థిక వృద్ధికి మరింత ఊతమిస్తాయని వివరించింది.రంగాల వారీగా విశ్లేషిస్తే, పారిశ్రామిక రంగం ముందస్తు అంచనాలను మించి రాణిస్తోందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు.??సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.??రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.వెల్లడించింది.

# డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డులను రేషన్ దుకాణాలలోనే పంపిణీ చేయాలి



బాబుల్ రెడ్డి నగర్ లో డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డులను పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



ఉప్పర్ పల్లి లో స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి

### మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్

### స్మార్ట్ కార్డులపై ప్రధాని చిత్రాన్ని ముద్రించకపోవడం బాధాకరం

### బీజేపీ నేత బొక్క బాల్ రెడ్డి

**బుద్వేల్, అక్టోబరు 6 (ప్రభాత ఉదయం)**

రేషన్ దుకాణాల వారిగా డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డులను పంపిణీ చేస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్ అన్నారు. మంగళవారం బాబుల్ రెడ్డినగర్ నిర్వహించిన డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్మార్ట్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. మైలార్దేవుపల్లి, ప్రగతి కాలనీ, బాబుల్ రెడ్డినగర్, కాటేదాన్, ఆటో స్టాండ్ రేషన్ షాపుల డీలర్లతో కలిసి బాబుల్ రెడ్డి నగర్ లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం వల్ల గందర గోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అలా కాకుండ ఎక్కడివారికి అక్కడే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటరమణ గుప్తా, భాస్కర్, ఎస్ అశోక్ కుమార్, మల్లేశ్, కాళీదాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పర్ పల్లి లో....**

ఉప్పర్ పల్లి లో స్థానిక రేషన్ దారులకు, ఎర్రబోడ రేషన్ కార్డు దారులకు డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ స్మార్ట్ కార్డులపై కేంద్ర ప్రభుత్వం ప్రమేయాన్ని పూర్తిగా తగ్గించే విదంగా తెలంగాణ ప్రభుత్వం చేసిం దన్నారు. రేషన్ ను ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం కూడా అని గుర్తు చేశారు. డిజిటల్ కార్డులపై ప్రధాని ఫోటో ను కూడా ముద్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పలుగుచెరువు నరేందర్, భూ పాల్, శ్రీకాంత్ రెడ్డి, మనోజ్, రేషన్ డీలర్లు నర్సింహ్మ, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

## ఫంక్షన్‌కు వెళ్ళొచ్చే సరికి ఇంట్లో చొరబడి రూ.23లక్షలు, ఐదు తులాల బంగారం చోరీ చేసిన ఇద్దరి అరెస్ట్

**బుద్వేల్, అక్టోబరు 6 (ప్రభాత ఉదయం) :**

తాళం వేసిన ఇంట్లో చొరబడి రూ.23లక్షల నగదు, ఐదు తులాల బం గారం ను చోరీకి చేసి ఏమి తెలియనట్లు తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను అత్తాపూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి నుంచి రూ.8.5 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఇంటి తాళాలు పగులగొట్టడానికి ఉపయోగించిన సుత్తి, స్క్రూ డ్రైవర్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం అత్తాపూర్ పోలీసు స్టేషన్ లో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. హసన్ నగర్ మదీనా మజీదు ప్రాంతంలో నివాసం ఉండే వ్యాపారి సయ్యద్ హమీద్ సెప్టెంబరు 25వ తేదీ రాత్రి వారి పిల్లల ఫంక్షన్ ను స్థానిక ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించాడు. దీంతో కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి వెళ్లారు. అదే ఫంక్షన్కు స్థానికంగా ఉండే మహ్మద్ ఉస్మాన్ (28), సయ్యద్ అన్వర్ (20) లనుకూడా పిలిచాడు వ్యాపారి సయ్యద్ హమీద్ చేసిన ఫంక్షన్ కు వచ్చిన మహ్మద్ ఉస్మాన్, సయ్యద్ అన్వర్ లు తిరిగి ఇం టికి వెళ్లి అక్కడి నుంచి తాళం వేసి ఉన్న వ్యాపారి సయ్యద్ హమీద్ ఇంటికి వెళ్లారు. సుత్తి, స్క్రూ డ్రైవర్ సహకారంతో ఇంటి తాళాలలను బ్రేక్ చేసి ఇంట్లో దాచిన రూ.23లక్షల నగదు ను, ఐదు తులాల బంగారం ను దోచుకున్నారు. ఏమి తెలియనట్లు తిరిగి ఫంక్షన్ కు వెళ్లారు. విశ్వసనీయ సమాచారం మేరకు సెప్టెంబరు 25న తెల్లవారు జామున ఫంక్షన్ నుంచి ఇంటికి వచ్చిన సయ్యద్ హమీద్ ఇంటి తాళాలు తెరిచి ఉండటంతో చూసి 26వ తేదీన అతా పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు, టాస్క్ఫోర్స్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు వారి ఇంటి సమీపంలో నివాసం ఉండే మహ్మద్ ఉస్మాన్, సయ్యద్ అన్వర్ లను అరెస్ట్ చేసి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి నుంరి రూ. 8.5లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, సుత్తి. స్క్రూడ్రైవర్ లను స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో అత్తాపూర్ ఇన్స పెక్టర్ ఎ సీతయ్య, టాస్క్ ఫోర్స్ ఇన్స పెక్టర్ కె రవి, డీఐ రాజు నాయక్ లు పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహనకు ప్రాధాన్యం

### ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు--ఓటింగ్ విధానంపై చర్చ

### ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్

**కూకట్ పల్లి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

రానున్న రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామమోహన్ రెడ్డితో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు హక్కు వినియోగించుకునే విధానం, ఓటింగ్ ప్రక్రియ తదితర అంశాలపై నాయకులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవడం, తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరంపై చర్చించారు. అలాగే పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ సంబంధిత అంశాలు, విద్యారంగ సమస్యలు, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై నాయకులు పరస్పరం చర్చించారు. పట్టభద్రుల సమస్యలను ఎన్నికల వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై ప్రతి అర్హత కలిగిన ఓటరుకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కు గురించి తెలుసుకుని, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు నమోదు నుంచి ఓటింగ్ వరకు ప్రతి అంశంపై ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ఎన్నికలపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి వి. జగదీశ్వర్ గౌడ్, సామ రామమోహన్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలోని బృందం తదితరులు పాల్గొన్నారు



## శివశంకర్ కాలనీలో ఘనంగా సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఉర్స్ ఉత్సవాలు

### హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా ఉర్స్ వేడుకలు - పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ పరిధిలోని శివశంకర్ కాలనీలో కొలువైన హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్ షా వార్షిక ఉర్స్ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, సనత్ నగర్ మాజీ విభాగ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూతాడి రాములు పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయిభాయి అంటూ అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకునే ఈ ఉర్స్ ఉత్సవాలు గంగాజమునా తెహజీబ్ కు నిదర్శనమని అన్నారు. సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా పెద్దలు ఆరిఫ్ భాయ్, స్థానిక నాయకులు, అఫ్జల్, జావేద్, అమీర్, దర్గా కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్సిడీపై మినుము విత్తనాలు లభ్యం: ఎంఏఓ రాజవర్ధన్ రెడ్డి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(ప్రభాత ఉదయం):**

రబీ 2026 సీజన్‌కు సంబంధించి "మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్" కార్యక్రమం కింద ప్రభుత్వ సబ్సిడీ మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యవసాయ కార్యాలయంలో ప్రస్తుతం 2.08 క్వింటాళ్ల మినుము విత్తనాలు నిల్వ ఉన్నాయని పేర్కొన్నారు. కిలో విత్తనాల అసలు ధర రూ.145 ఉండగా, ప్రభుత్వం రూ.120 సబ్సిడీగా అందిస్తోందని తెలిపారు. దీనితో రైతు వాటాగా కిలోకు రూ.25 చొప్పున, 4 కిలోల ప్యాకెట్‌కు రూ.100 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సబ్సిడీ మినుము విత్తనాలను పొంది రబీ సీజన్‌లో పప్పుధాన్యాల సాగును పెంచాలని వ్యవసాయ శాఖ తరపున కోరారు. ఆసక్తి గల రైతులు తమ వివరాలతో వెంటనే మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.



## పత్తి రంగంలో సంస్కరణలు అవసరం : సురేంద్ర మోహన్

**బుద్వేల్ , అక్టోబరు 6 (ప్రభాత ఉదయం):**

పత్తి (కాటన్) రంగంలో సంస్కరణలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం, వ్యవసాయ సంస్థలు, పరిశ్రమలు, రైతతుల మధ్య సమన్వయం అవసరం అని తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ, సహకారం శాఖ కార్యదర్శి కె సురేంద్రమోహన్ అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ లో మంగళవారం రిఫార్మ్ ఉత్సవ్ – 2026 లో కేంద్ర జౌళిశాఖ కార్యక్రమాలు, డిజిటల్ మార్పు, ఉత్పాదకత, నాణ్యత, ఎంఎస్పీ కొనుగోళ్లపై దృష్టి అనే అంశం పై నిర్వహించిన సదస్సు కు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. పత్తి రైతుల సాధికారత, జౌళిపరిశ్రమ బలోపేతం, పత్తి విలువ శ్రేణిలో పారదర్శకత, సామర్థ్యం, వ్యాపార సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర జౌళి శాఖ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమ ంలో పాల్గొన్న సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సంప్రదాయ సాగు తో పోలిస్తే అధిక సాంద్రత మొక్కలు నాటే విధాననం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తెలంగాణ లో ఈ విధానం విస్తరణ కు విధానపరమైనన చర్యలు అవసరం అన్నారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ గుప్తా మాట్లాడుతూ, పత్తి రైతుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు సాంకేతికత ఆధారిత, పారదర్శకత, రైతు కేంద్రిత కార్యకలాపాల దిశగా సంస్థ ముం దుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు కాటన్ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# తాము కూల్చమంటున్నది మసీదును కాదు

### హస్తాల వీరన్న గుట్ట లోని కోనేరు మధ్య లో ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ప్రహరీ ని తొలగించాలి

**బుద్వేల్, అక్టోబరు 6 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం చింతల్ మెట్ లో గల హస్తాల వీరన్న గుట్ట దేవాలయ ప్రాంగణాన్ని భక్తులకు సౌకర్యంగా ఉండటానికి పనులు జరుగుతున్నాయి. అందులో బాగంగా మంగళవారం ఎస్కవలేటరు సహయంతో ముళ్ల కుంపలను, పిచ్చి చెట్లను తొలగించారు. హస్తాల వీరన్న గుట్ట (వీరభద్ర స్వామి) దేవాలయం ముందు గల కోనేరు (గుండం) లో సింహ బాగాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి ప్రహరీగోడ నిర్మించడంతో వివాధం ప్రారంభమైంది. దీనిపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ స్పందించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను తెలుసుకున్నారు. బీజేపీ నాయకులు వై.శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి, జి బాబురావు లు ప్రతి రోజు అదే ప్రాంతంలో ఉండి కబ్జాలను తొలగించాలని స్థానికులతో కలసి డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, నాయకులు పలుగుచెరువు నరేందర్, ఈ వేణుగోపాల్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ హైదర్ గూడ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్ర పాల్ రెడ్డి హస్తాల వీరన్న గుట్ట స్థలాలను కాపాడాలని డిమాండ్ చేస్తు వస్తున్నారు. బీజేపీ నాయకులు వచ్చి పోతుండటాన్ని చూసిన ఓ వర్గం ప్రజలు బహదూర్పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ను పిలిపించి మసీదు స్థలాన్ని కూల్చడానికి అధికారులు వస్తున్నారని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీంతో అటు మజ్లిస్, ఇటు బీజేపీ నాయకులతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అందరు కలసి అధికారులతో మాట్లాడి అక్కడికి పిలిపించి మసీదు కూల్చడం కాదని, హిందువలు పవిత్రంగా బావించే గుండం లో ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ప్రహరీగోడ ను కూల్చమని చెబుతున్నామని తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి, పలుగుచెరువు నరేందర్ దగ్గరుండి దేవాలయ పరిసరాలను శుభ్రం చేయించారు.




చింతల్ మెట్ హస్తాల వీరన్న గుట్ట వద్ద శుభ్రం చేయిస్తున్న బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి, పలుగు చెరువు నరేందర్ లు




## గోనుపాడు గ్రామంలో పెన్షన్ల పరిశీలన

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(ప్రభాత ఉదయం):**

గద్వాల మండలం గోనుపాడు గ్రామ పంచాయతీలో మంగళవారం పెన్షన్ల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు మరియు ఎంపీడీఓ శైలజ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారుల పెన్షన్ల రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. రాములమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబ్బు కాదు.. ప్రాణమే ముఖ్యం!

**'ఐదు రూపాయల వైద్యుడు' అస్తమయం..**

**పేదల కన్నీటిలో కలిసిన డాక్టర్ యదయ్య**

**'ముందు వైద్యం చేయించుకో.. డబ్బుల సంగతి తర్వాత చూద్దాం' అన్న మానవతామూర్తి**

**దాదాపు ఐదు దశాబ్దాల పాటు నిరుపేదలకు వైద్య సేవలు.. వేల కుటుంబాల గుండెల్లో చెరగని జ్ఞాపకం**

**శేరిలింగంపల్లి: అక్టోబర్ 6' (ప్రభాత ఉదయం):**

"డబ్బులు లేవు డాక్టర్..." అని పేద రోగి చెబితే.. "ముందు నీ ఆరోగ్యం చూసుకో.. డబ్బుల సంగతి తర్వాత చూద్దాం" అని భరోసా ఇచ్చే ఆ వైద్యుడి గొంతు ఇక వినిపించదు. "ప్రాణం పోతే తిరిగి రాదు.. డబ్బు పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు" అంటూ రోగి ప్రాణానికి డబ్బుకంటే విలువ ఇచ్చిన డాక్టర్ డి. యదయ్య కన్నుమూశారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు పటాన్‌చెరు, చందానగర్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు వైద్య సేవలందించిన ఆయన సోమవారం ఉదయం 11.20 గంటలకు స్వల్ప అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఐదు రూపాయల ఫీజుతో వైద్యం అందించిన రోజుల్లో 'ఐదు రూపాయల డాక్టర్'గా పేరు తెచ్చుకుని.. జీవితాంతం పేదల వైద్యుడిగా నిలిచిన యదయ్య అస్తమయంతో ఆయనను ఆశ్రయించిన వేలాది కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యాయి.

**పేదరికం నుంచి వచ్చారు.. పేదల బాధను అర్థం చేసుకున్నారు**

పటాన్‌చెరు ప్రాంతంలోని ఓ నిరుపేద చిన్న రైతు కుటుంబంలో జన్మించిన డాక్టర్ యదయ్య చిన్ననాటి నుంచే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కష్టాలను అధిగమించి వైద్య విద్యను పూర్తి చేశారు. వైద్యుడిగా స్థిరపడేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ.. తనలాంటి పేద కుటుంబాల బాధను మరువలేదు. వైద్యాన్ని కేవలం వృత్తిగా కాకుండా మానవ సేవగా భావించి జీవితాన్ని పేదల సేవకే అంకితం చేశారు.

**ఐదు రూపాయల ఫీజు.. జీవితాంతం అదే సేవాభావం**

దాదాపు ఐదు దశాబ్దాల క్రితం పేదల నుంచి కేవలం ఐదు రూపాయల ఫీజు తీసుకుని వైద్యం చేసేవారు. అప్పట్లోనే ఆయనకు స్థానికులు ప్రేమగా 'ఐదు రూపాయల డాక్టర్' అని పేరు పెట్టారు. కాలం మారింది.. వైద్య ఖర్చులు పెరిగాయి.. వైద్యరంగం వ్యాపార ధోరణి సంతరించుకుంది. కానీ




పేదల వైద్యుడు యాదయ్య..

యదయ్య సేవాభావం మాత్రం మారలేదు. చేతిలో డబ్బులు లేక వైద్యం కోసం వచ్చిన వారిని ఆయన వెనక్కి పంపేవారు కాదని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. అవసరమైతే ఉచితంగా మందులు ఇచ్చేవారని, పేద కుటుంబాల పరిస్థితిని అర్థం చేసుకుని వైద్య సేవలు అందించేవారని చెబుతున్నారు.

**'డబ్బు పోతే సంపాదించుకోవచ్చు.. ప్రాణం పోతే?'**

డాక్టర్ యదయ్య తరచూ చెప్పే మాటలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పట్టేవని ఆయనను గుర్తుచేసుకున్న వారు చెబుతున్నారు. "ప్రాణం పోతే తిరిగి రాదు.. డబ్బు పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు" అనే ఆలోచనతో ఆయన రోగులకు వైద్యం చేసేవారని అంటున్నారు. డబ్బులు చెల్లించలేని స్థితిలో వచ్చిన వారిని చూసి ముందుగా వారి ఆరోగ్యాన్ని పట్టించుకునేవారు. రోగి పరిస్థితి కంటే అతని జేబును చూడని వైద్యుడుగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

**ఒక తరం కాదు.. తరతరాలకు వైద్యం**

యదయ్య సేవలకు మరో ప్రత్యేకత ఉంది. ఒక కుటుంబంలోని తాతకు వైద్యం చేసిన ఆయన అదే కుటుంబంలోని పిల్లలకు, మనవళ్లకు కూడా వైద్యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఇలా ఒక తరం నుంచి మరో తరానికి ఆయనతో అనుబంధం కొనసాగింది.

అందుకే ఆయనకు రోగులు కేవలం 'పేషెంట్లు' కాదు.. కుటుంబ సభ్యుల్లాంటి వారు.

**మందులతో పాటు భరోసా ఇచ్చిన వైద్యుడు**

యదయ్య వద్దకు వెళ్లిన వారికి మందులతో పాటు మనోధైర్యం కూడా లభించేదని ఆయనను గుర్తుచేసుకున్న వారు చెబుతున్నారు. అనారోగ్యంతో ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేవారు. పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని వారి బాధను తన బాధగా భావించేవారు. వైద్యం చేయడం మాత్రమే కాదు.. వైద్యం అందని మనిషికి చేయూతనివ్వడం ఆయనకు తెలిసిన సేవ.

**'పేదల వైద్యుడు'గా ప్రజల గుండెల్లో చిరస్థానం**

డాక్టర్ యదయ్య మృతివార్త పటాన్‌చెరు, చందానగర్ పరిసర ప్రాంతాల్లోని ఆయనను అభిమానించే కుటుంబాలను తీవ్ర విషాదంలో ముంచింది. ఆయన వద్ద వైద్యం పొందిన వృద్ధులు, పేద కుటుంబాలు ఆయన సేవలను కన్నీటితో స్మరించుకున్నారు. పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఐదు రూపాయలతో ప్రారంభమైన ఆయన వైద్య సేవల ప్రయాణం.. చివరకు వేలాది కుటుంబాల గుండెల్లో చోటు సంపాదించింది.

**మిగిలింది పేరు కాదు.. మనుషుల జ్ఞాపకాలు**

డాక్టర్ యదయ్య భౌతికంగా దూరమైనా.. ఆయన సేవల జ్ఞాపకాలు మాత్రం పటాన్‌చెరు, చందానగర్ ప్రజల మధ్య చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. ఆయన ఇచ్చిన మందులు ఎన్నో వ్యాధులను నయం చేసి ఉండొచ్చు. కానీ ఆయన పలికిన "ముందు ఆరోగ్యం చూసుకో.. డబ్బుల సంగతి తర్వాత చూద్దాం" అన్న మాటలు మాత్రం ఎన్నో పేద కుటుంబాలకు జీవితాంతం గుర్తుండిపోతాయి. డబ్బుకు విలువ ఉన్న సమాజంలో.. మనిషి ప్రాణానికి విలువ ఇచ్చిన వైద్యుడు యదయ్య.

ఐదు రూపాయల డాక్టర్‌గా మొదలై.. పేదల వైద్యుడిగా ఎదిగి.. చివరకు వేలాది హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా మిగిలిన డాక్టర్ డి. యదయ్యకు ప్రజలు కన్నీటి నివాళి అర్పించారు.



## అత్యధిక సంఖ్యలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం):**

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు చాలా సహకరిస్తాయని ప్రధానంగా ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి చాలా దోహదపడతాయని విద్యార్థులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడమే కాకుండా విజయమే లక్ష్యంగా ఆడాలని మరియు దృఢ సంకల్పాన్ని పెంపొందించుకొని ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికలను రూపొందించుకుంటూ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో సెప్టెంబర్ 29న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించినటువంటి వివిధ ఎస్జీఎఫ్ జోనల్ ఛాంపియన్షిప్స్ లో వివిధ విభాగాల్లో ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్రస్థాయి పోటీలలోను అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. అండర్ 14 బాలురు రాష్ట్ర స్థాయి హాకి ఛాంపియన్షిప్ కు ఎంపికైన వారు డి శివన్ రెడ్డి ,ఏ రితిక్ పటేల్, వీ రేవంత్ ,రాష్ట్రస్థాయి పోటీలు రంగారెడ్డిలో నిర్వహణ అండర్ 14 బాలికల రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్షిప్కు ఎంపికైన వారు జోయా ,ఏ.నైకా రెడ్డి ,వి.లక్ష్మీ ప్రసన్న ,రాష్ట్రస్థాయి పోటీలు కామారెడ్డిలో నిర్వహించబడును అండర్ 17 - బాలురు రాష్ట్ర స్థాయి హాకి ఛాంపియన్షిప్కు ఎంపికైన వారు .సిహెచ్.జయంత్ రాష్ట్రస్థాయి పోటీలు జోగులాంబ గద్వాల్ లో నిర్వహించబడును. వివిధ విభాగాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలతో పాటు పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయి పోటీలలోనూ అద్భుతమైన క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అత్యధిక సంఖ్యలో వివిధ పోటిలకు విద్యార్థులు ఎంపికైన సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## జేఎన్టీయూహెచ్‌లో క్రీడా సదుపాయాలు మెరుగుపరచాలని వినతి

**స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభించాలని రిజిస్ట్రార్ కు విద్యార్థుల విజ్ఞప్తి**

**కూకట్ పల్లి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు.యూనివర్సిటీ క్యాంపస్ లోని ప్రస్తుత క్రీడా మౌలిక సదుపాయాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు, పరికరాల మార్పిడి, కొత్త క్రీడా సామగ్రి అందించాలని వినతిపత్రంలో కోరారు.ప్రధానంగా జిమ్ పరికరాల మరమ్మతులు, కొత్త డంబెల్ ర్యాక్స్, వాలీబాల్ లు, దెబ్బతిన్న వాలీబాల్ నెట్, ఫ్లడ్ లైట్ల మరమ్మతులు, బ్యాడ్మింటన్ నెట్, కొత్త క్యారమ్ బోర్డులు, టెన్నికాయిట్ పరికరాలు, క్రికెట్ వికెట్లు, బౌండరీ కోన్స్, టేబుల్ టెన్నిస్ బ్యాట్స్, బాల్స్ అందించాలని కోరారు.అదే విధంగా ప్రస్తుతం మూసివున్న యూనివర్సిటీ స్విమ్మింగ్ పూల్ ను వీలైనంత త్వరగా పునఃప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. బాలురు, బాలికలకు తగిన ఏర్పాట్లతో పాటు వారి విద్యా షెడ్యూల్ కు అనుగుణంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో స్విమ్మింగ్ పూల్ ను అందుబాటులో ఉంచాలని కోరారు.విద్యార్థుల వినతిని సానుకూలంగా స్వీకరించిన రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మి విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని క్రీడా సదుపాయాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ పీహెచ్ డీ స్కాలర్ చల్ల రామకృష్ణ రెడ్డి, బీటెక్ విద్యార్థులు జయరాం నాయక్, సాయిరాం, హర్ష, విక్రమ్, నితిన్, విశ్వజిత్, సంపత్, మనోహర్, చందు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**వసంతనగర్ డివిజన్ లో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'**

**పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం)**

భారతీయ జనతా పార్టీ వసంతనగర్ డివిజన్ పరిధిలో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు రత్నకుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ డ్రైవ్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యతని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని అన్నారు. పార్టీ పిలుపు మేరకు సేవా సంకల్ప అభియాన్ ద్వారా ఇటువంటి సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ గురుప్రసాద్, సీనియర్ నాయకులు సుధా రవి, కోటేశ్వరరావు, మోహన్ కృష్ణ, తోట రమేష్, మధు గౌడ్, శ్రీనివాస్, కౌడిన్య, రవి, కోటిలింగం, వంశీ, రఘువీర్, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన శ్రీ సరస్వతీ టాలెంట్ హై స్కూల్, గద్వాల్ విద్యార్థులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(ప్రభాత ఉదయం):**

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీ సరస్వతీ టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మాకం భీమపల్లి తెలిపారు. ఈ నెల 4వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అరవింద్ అండర్-14 విభాగంలో 300 మీటర్ల పరుగు పందెంలో మరియు 7వ తరగతి విద్యార్థులు రోహిత్ నాయక్ అండర్-12 విభాగంలో 60, 200 మీటర్ల పరుగు పందెంలో, సేవా నాయక్ అండర్-10 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెం పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికై, ఈ నెల 8, 9వ తేదీల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ అర్.వెంకటయ్య గౌడ్, ఇంచార్జి కృష్ణారెడ్డి, పిఇటి లు వేణు మరియు ఆనంద్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## బాలాజీనగర్‌లో అనుమతి లేని నిర్మాణం కూల్చివేత

**అనుమతులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: టౌన్ ప్లానింగ్ అధికారులు**

**పటాన్ చెరు, అక్టోబర్ 6 ( ప్రభాత ఉదయం):**



సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఓ భవనంలో గురువారం మున్సిపల్ అధికారులు పాక్షిక కూల్చివేతలు చేశారు. నిబంధనలను అతిక్రమించి, అదనపు అంతస్తులను నిర్మించినట్లు గుర్తించిన సిటీ ప్లానింగ్ విభాగం అధికారులు ప్రత్యేక బృందంతో రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు.సీఎంసీ కమిషనర్, అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అనుమతి పొందిన ప్లాన్ కంటే అదనంగా నిర్మాణాలు చేపట్టినట్లు తేలడంతో యంత్రాల సహాయంతో తో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా లేదా అనుమతులు మించి భవనాలు నిర్మిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై నిరంతర నిఘా ఉంటుందని, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మధుబన్ కాలనీలో దుర్గమ్మకు ఘనంగా కర్ర పూజ..

**అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు..**

**ఉత్సవాల కోసం వేదికల ముస్తాబు..**

**మధుబన్ కాలనీలో కర్రపూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్05(ప్రభాత ఉదయం)**

దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మధుబన్ కాలనీలో శ్రీవిజయ కనకదుర్గా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా కర్ర (దండు)పూజ నిర్వహించారు.కర్ర పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ముందు ఆనవాయితీగా నిర్వహించే కర్ర పూజలను వైభవంగా చేపట్టారు.కర్ర దండుకు పసుపు కుంకుమలు పూసి... పూలదండలు మామిడి తోరణాలు ఏర్పాటుచేసి... నూతన వస్త్రములు నవధాన్యాలను పోసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,నియోజకవర్గం అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు,భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# తల కొంత.. అవినీతి అంతా...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,పెద్దపల్లి అక్టోబర్ (ప్రభాత ఉదయం):**

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి బుసలు కొడుతుంది. ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి కాసులు దండుకుంటున్నారు. దస్తా వేజు లేఖరులు దళారుల దందా సాగిస్తూ అందిన కాడికి వసూలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 14 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. గంగాధర కరీంనగర్ రామగుండం పెద్దపల్లి వంటి కార్యాలయంలో ప్రతిరోజు సుమారు 40 రిజిస్ట్రేషన్లు మిగతా కార్యాలయాల్లో 20 రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.

**మామూళ్లు ఇలా**

ఇంటి రిజిస్ట్రేషన్ కు రూ. 2000 ,సాధారణ డాక్యుమెంటుకు, వీలునామా దస్తావేజు కు రూ. 1000 ,నాలా రిజిస్ట్రేషన్ కు రూ. 3000 కుటుంబ ధృవీకరణ పత్రం లేక రిజిస్ట్రేషన్ రూ. 5000 నుంచి 10,000 ఆస్తిలో కొంత భాగం మీరు రిజిస్ట్రేషన్ చేస్తే రూ. 10,000 వివాహ రిజిస్ట్రేషన్ కు రూ. 500 ఆస్తి సంబంధించిన ఈసీ సీసీలు ఇవ్వడానికి రూ. 1000 వసూలు చేస్తున్నారు. వాస్తవానికి పై ధ్రువీకరణ పత్రాలకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే రూ. 550 చెల్లిస్తే సరిపోతుంది కానీ దస్తావేజు లేఖరులు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇవన్నీ కార్యాలయాల్లో ఇవ్వడానికి డాక్యుమెంట్ రైటర్లు వద్ద ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తూ నొక్కేస్తున్నారు.

**చాలా నాతో సరిపెట్టకుండా...**

ఏదైనా అస్తి సంబందించిన మార్కెట్ విలువ ప్రకారం అమ్మకాని కైతే 7.5% ,గిఫ్ట్ డీడ్ కు 5.5%, పార్టీషన్ కు ఒక శాతం జాయింట్ రిలీజ్ కు 3.5% మాటిగేజ్ కు 0.5% మాటిగేజ్ రిలీజ్ క్యాన్సల్ కు 2500 మాటిగేజ్ కు 230 నుంచి 300 స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. వివాహ రిజిస్ట్రేషన్ చాలనుకు 250 నోటరీ కి 200 చెల్లించాల్సి ఉండగా 3000 వరకు వసూలు చేస్తున్నారు. కార్యాలయంలో ఒక్కొక్క పర్సంటేజ్ లెక్క రోజువారీగా వాటాలు పంచుకోవడం ఆనవాయితీ.



**పట్టుబడిన మారని తీరు...**

గంగాధర లో ఏడాదిన్నర కిందట అక్రమ పట్టా వ్యవహారంలో అప్పటి సబ్ రిజిస్టర్ సస్పెండ్ చేయగా మరో ఇన్చార్జ్ అధికారి బాధితుల నుంచి ఈ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు గంగాధర సబ్ రిజిస్టర్ ఆఫీసులో గత ఐదు సంవత్సరాల నుంచి ఫైనాన్స్ వ్యాపారానికి చెందిన మోహన్ రెడ్డి బినామి అక్రమ రిజిస్ట్రేషన్లకు మరి కొంతమంది ఫైనాన్స్ వ్యాపారుల అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లకు సబ్ రిజిస్టర్ కార్యాలయ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ రోజువారి రిజిస్ట్రేషన్ లో వచ్చిన డబ్బును దస్తావైదు లేఖర్ల నుండి పంచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.గంగాధర లో నకిలీ పత్రాలు సృష్టించి పట్టా చేయించడంలో దస్తావేజు లేఖరి హస్తముందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఒక మూడంతస్తుల భవనం రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు పాత్రాలతో బురుడు కొట్టించే ప్రయత్నాన్ని సబ్ రిజిస్టర్ పసిగట్టి డాక్యుమెంట్ రైటర్ మందలించినట్లు తెలుస్తుంది. యజమానిని ఆరా తీయగా అసలు విషయం వెల్లోకి రాగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ రద్దు చేశారు. పెద్దపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆస్తిబాదిలాయింపుకు సంబంధించి ప్రైవేటు వ్యక్తి ద్వారా లక్షకుపైగా యూపీ ద్వారా తీసుకున్నట్లు గుర్తించి అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.

# దళితులకు ఒక నీతి.. బడా బాబులకు మరో నీతా?

**బొల్లారం అసైన్డ్ భూములపై కాంగ్రెస్ నాయకుడు బంగరిగళ్ళ రాజగోపాల్ తీవ్ర ఆగ్రహం**

**కలెక్టర్ అధికారాలను ఆర్డీవో ఎలా ప్రయోగిస్తారు?**

**నిరుపేదలకు కొర్రీలు.. పలుకుబడి ఉన్నవారికి కట్టబెట్టడమా?**

**అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**

**పటాన్ చెరు, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం):**

నిరుపేదలకు, దళితులకు జీవనాధారంగా ఉండాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూముల కేటాయింపులు, పట్టాల మార్పిడి విషయంలో అధికారులు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సామాన్య దళితులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా నిబంధనల కొర్రీలు చూపే అధికారులు, పలుకుబడి ఉన్న అగ్రవర్ణాల వారికి మాత్రం అడ్డగోలుగా 'పట్టా'లు ఎలా కట్టబెడతారంటూ బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగరిగళ్ళ రాజగోపాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బొల్లారంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న భూవ్యవహారాలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ పరిపాలనా యంత్రాంగం తీరును తూర్పారబట్టారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్‌మెంట్ భూముల విషయంలో నిబంధనలు కేవలం బడుగు, బలహీన వర్గాలకే వర్తిస్తాయా? లేక అధికారుల దయాదాక్షిణ్యాలు కొందరికే పరిమితమా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ప్రధానంగా రెండు కీలక అంశాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సామాజిక న్యాయం ఎక్కడ? ద్వంద్వ ప్రమాణాలెందుకు?**



బొల్లారం పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూముల విషయంలో అధికారులు పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారనేది బహిరంగ రహస్యంగా మారిందని రాజగోపాల్ ఆరోపించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూమిలేని నిరుపేదలు, దళితులకు మాత్రమే వ్యవసాయం లేదా జీవనోపాధి కోసం ప్రభుత్వ భూములను అసైన్ చేయాల్సి ఉంటుంది. అయితే, నిజమైన లబ్ధిదారులైన దళితులకు మాత్రం 'రూల్స్ అడ్డం వస్తాయి', 'మార్కెట్ విలువ పెరిగింది', 'చట్టం ఒప్పుకోదు' అంటూ దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో పలుకుబడి, రాజకీయ అండదండలు ఉన్న అగ్రకులాల వ్యక్తులకు మాత్రం రికార్డులను సైతం మార్చేసి యథేచ్ఛగా పట్టాలు చేసి ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. "ఇస్తే బొల్లారంలోని అర్హులైన పేదలు, దళితులందరికీ అసైన్డ్ భూములపై పూర్తిస్థాయి పట్టా హక్కులు కల్పించాలి లేదంటే కొందరికే అడ్డగోలుగా ఎలా అనుకూలంగా వ్యవహరిస్తారు?" అని ఆయన నిలదీశారు.

**అధికార పరిధి దాటిన ఆర్డీవో నిర్ణయాలు? -- కలెక్టర్ పాత్రేది?**

ఈ భూవ్యవహారంలో చట్టపరమైన, పరిపాలనాపరమైన అతిక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజగోపాల్ ఆరోపించారు. సాధారణంగా ప్రభుత్వ లేదా అసైన్డ్ భూముల స్వభావాన్ని మార్చడం, మినహాయింపులు ఇవ్వడం లేదా కేటాయింపులపై తుది నిర్ణయాలు తీసుకోవడం వంటి సర్వాధికారాలు జిల్లా స్థాయి అత్యున్నత అధికారైన జిల్లా కలెక్టర్‌కు మాత్రమే ఉంటాయి. కానీ క్షేత్రస్థాయిలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ ) పరిధి దాటి వ్యవహరిస్తూ, ఎన్ఓసి పట్టా ధ్రువీకరణలు ఎలా జారీ చేస్తారని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్ పరిధిలోని అధికారాలను ఆర్డీవో స్వయంగా ప్రయోగించడం నిబంధనలకు విరుద్ధమని, దీని వెనుక భారీ స్థాయిలో అవినీతి, ప్రైవేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయని విమర్శించారు.

**ఉన్నత స్థాయి విచారణకు డిమాండ్**

హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో బొల్లారం ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పెరిగిన ధరలను ఆసరాగా చేసుకుని, పాత చట్టాలు, రికార్డుల సవరణల ముసుగులో విలువైన అసైన్డ్ , ప్రభుత్వ భూములను ప్రైవేట్ పట్టా భూములుగా మార్చేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని పలువురు నాయకులు ఎప్పటినుంచో ఆరోపిస్తూ ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆర్డీవో జారీ చేసిన పట్టాలు, ఎన్‌వోసీలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అర్హులైన స్థానిక దళితులందరికీ న్యాయం చేయాలని రాజగోపాల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# భానూరు గ్రామ అభివృద్ధికి బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం సహకరించాలి

**పరిశ్రమ యాజమాన్యాన్ని కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, అక్టోబర్ 6(ప్రభాత ఉదయం):**

భానూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించి, గ్రామ ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం సహకరించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.మంగళవారం భానూరు గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి బిడిఎల్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా భానూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా కంచర్లగూడెం ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి, భానూరు--కంచర్లగూడెం బీటీ రోడ్డు మరమ్మతులు తదితర అత్యవసర అభివృద్ధి పనులకు బిడిఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



**25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలి**

అదేవిధంగా భానూరు గ్రామానికి చెందిన పలువురు కార్మికులు గత 25 సంవత్సరాలుగా బిడిఎల్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వారిని తొలగించి వారి స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటూ, సుదీర్ఘకాలంగా సంస్థకు సేవలందిస్తున్న కార్మికుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.

భానూరు గ్రామం బిడిఎల్ పరిశ్రమకు సమీపంలో ఉన్నందున సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విద్య, రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని సూచించారు.

**త్వరలో సీఎస్ఆర్ నిధుల కేటాయింపు**

ఎమ్మెల్యే విజ్ఞప్తికి బిడిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భానూరు గ్రామ అభివృద్ధికి బిడిఎల్ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని, త్వరలోనే సీఎస్ఆర్ నిధులను కేటాయించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈడీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు పరిశ్రమల సామాజిక బాధ్యత కూడా కీలకమని, భానూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో సమగ్రంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, వార్డు సభ్యులు ప్రవళిక నరేందర్, రవీందర్ రెడ్డి, నితీష మాణిక్యం, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, ముత్తిరెడ్డి, తిరుపతి, శివయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సత్కారం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం):**

ఇటీవల జరిగిన జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డి గారిని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137—ూ, కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వాసుదేవ హాస్పిటల్‌లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా. ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్ శ్రీ కొంజర్ల మహేశ్, వి డి జి–2 శ్రీ సాగర్ రెడ్డి, శ్రీ శ్రవణ్, శ్రీ మహేంద్ర రెడ్డి, జిల్లా పీ ఆర్ ఓ శ్రీ పుల్లాల శ్యామ్, శ్రీ ఈద కుమారస్వామి, శ్రీ గాలిపల్లి నాగేశ్వర్, శ్రీ చర్మల వెంకటేశ్వర్లు, శ్రీ సుద్దపల్లి ప్రసాద్, శ్రీ పండగ నాగరాజు, శ్రీ ఆల్లాడి ఆనంద్ కుమార్, ఎస్ పి.వెంకన్నడాక్టర్. జి. అశోక్ , డాక్టర్ .రామకృష్ణ (నేత్ర వైద్య నిపుణుడు), డాక్టర్ జి.ఎం. కిరణ్, డాక్టర్ శశికాంత్, డాక్టర్ పురుషోత్తం.తదితరులు, అలాగే వివిధ అలయన్స్ క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, అలయన్స్ క్లబ్ సభ్యులు మరియు లైఫ్ మెంబర్లకు రక్తం అవసరమైనప్పుడు కోల అన్నారెడ్డి గారిని, జిల్లా కార్యవర్గాన్ని సంప్రదించి రక్తసేవలను పొందవచ్చని తెలిపారు.అలాగే, అలయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలతో కలిసి అలయన్స్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు."సేవే లక్ష్యం -- రక్తదానం ప్రాణదానం" అనే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (ప్రభాత ఉదయం):**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుకు ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు, వైస్ చైర్మన్‌గా వుట్కూరి రాధాకృష్ణారెడ్డి, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా పెండ్యాల కేశవరెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్‌గా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్ యుత్ కోఆర్డినేటర్ గా మొగలోజు రాకేష్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోల అన్నారెడ్డి, పెద్ది విద్యాసాగర్ , చిదుర సురేష్ , పి.శ్రీహరి రెడ్డి, రాగి శ్రీనివాస్ , సాయిని నరేందర్ ,హనుమాండ్ల రాజిరెడ్డి, కాన్పర్తి మనోహర్ రావు , ఎలుగందల మునీందర్ ఎన్నికయ్యారు.ఎన్నికల్లో విజయం సాధించిన నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్, జిల్లా టిజీఓల అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్లను వారి చాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్, సీపీకి పూల బొకేలు, స్వీట్లు అందించి నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు.అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ, డీఆర్ఓలను కూడా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యవర్గాన్ని పరిచయం చేసుకున్నారు.నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంగెం లక్ష్మణరావు మాట్లాడుతూ, తమ ఎన్నికలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ తో పాటు ఉద్యోగ జేఏసీ నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు.అన్ని శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, జిల్లా అధికారులు తదితరులను సమన్వయం చేస్తూ ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నాయకులు కృషి చేశారని, తమ విజయానికి వారు వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు.తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో ముందుంటామని అన్నారు. మానవతా సేవలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కరీంనగర్ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మానవతా సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. రక్తదాన కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.సమాజంలోని ప్రతి వర్గానికి రెడ్ క్రాస్ సేవలు మరింత చేరువయ్యేలా సమన్వయంతో పనిచేస్తామని, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, వెలిచాల సుమంత్రావు రాంమోహన్ కోండల్ రెడ్డి జలాలుద్దిన్ అక్బర్ తదితరులు అభినందనలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608